బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి
- పార్టీలో పలువురి చేరిక

బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

కొడకండ్ల, అక్టోబర్ 19 : బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకే పార్టీలో భారీగా చేరుతున్నారని డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏడునూతుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎలికట్టె కుమారస్వామితో పాటు పలువురికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఎక్కువ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అందరూ సమన్వయంతో పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. అందరికి మంత్రి అండ ఉంటుందని ఉత్సాహంగా పని చేసి ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీరస్వామి, ఉప సర్పంచ్ ఎలికట్టె సోమన్న, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న, నాయకులు సాయికృష్ణ, మధు, లింగయ్య, కిషన్, నర్సయ్య, కుమార్, మురళి, నవీణ్, ఎల్లయ్య, వెంకన్న, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గోవులను అందిస్తున్న మహేశ్ అగర్వాల్

గోరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కొడకండ్ల, అక్టోబర్ 19 : గోవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు. మండలంలోని నీలిబండతండా పరిధిలోని రైతులకు బుధవారం రాత్రి 10 మంది రైతులకు దూడలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల తయారీలో గోవులది ప్రత్యేక పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో విమల సోమాని, వార్డు సభ్యులు, గోశాల కార్యదర్శి రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

డోర్నకల్, అక్టోబర్ 19 : డోర్నకల్ పోలీసుస్టేషన్‌ను గురువారం ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్‌లో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విధులను స్టేషన్ సంబంధిత ఫైల్స్ రికార్డులను పరిశీలించారు. పట్టణాలు, గ్రామాల్లో నగదు తరలింపుపై పకడ్బందీగా నిఘా ఉంచాలని సూచించారు. చెక్ పోస్టులు వద్ద విస్తృత తనిఖీ చేపట్టాలన్నారు. పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఉపేందర్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల కళాజాత

దంతాలపల్లి, అక్టోబర్ 19 : మండలంలోని గున్నెపల్లి గ్రామంలో మూఢ నమ్మకాలపై కళాజాత నిర్వహించారు. దంతాలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి కళా బృందం మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, గుడుంబా, గుట్కా, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, దురలవాట్లతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేశ్‌బాబు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కావొద్దని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాజాత బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్యానాయక్ వాహనం తనిఖీ

డోర్నకల్, అక్టోబర్ 19 : ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎమ్మెల్యే రెడ్యానాయక్ వాహనాన్ని డోర్నకల్ బీసీ కాలనీ చెక్ పోస్టు వద్ద గురువారం పోలీసులు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది వాహనాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై నాగేశ్వరావు, సిబ్బంది శివ పాల్గొన్నారు.

దేవరుప్పలలో క్యాన్సర్ వ్యాధిపై జరిగిన శిక్షణా తరగతుల్లో పాల్గొన్న వైద్యులు, వైద్య సిబ్బంది

అసంక్రమిత వ్యాధులపై అవగాహన

దేవరుప్పుల, అక్టోబర్ 19 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో అసంక్రమిత వ్యాధులపై ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు గురువారం అవగాహన తరగతులు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ సుధీర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లుగా డాక్టర్లు కిశోర్, కమలహాసన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన ఉంటేనే ఎన్‌సీడీ ప్రోగ్రాం విజయవంతం అవుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు వచ్చే వ్యాధుల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, మగవారిలో వచ్చే నోటి క్యాన్సర్‌లపై వారికి అవగాహన కల్పించారు. కాగా ఇకపై వైద్యశాఖ ఈ వ్యాధులను రికార్డు చేయడానికి నూతన వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చిందని. ఈ వెబ్‌సైట్‌లో ఏఎన్ఎంలు క్యాన్సర్‌తో పాటు అసంక్రమిత వ్యాధులు సోకిన వారి పేర్లు ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వెల్‌నెస్ సెంటర్ డాక్టర్లు శ్రీలక్ష్మి, మనోజ్‌కుమార్, వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్లు భాగ్య, ఏఎన్ఎం సంపూర్ణ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఉషాదయాకర్‌రావు

బాధితులకు ఉషాదయాకర్‌రావు పరామర్శ

దేవరుప్పుల, అక్టోబర్ 19: మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మంత్రి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. మండలంలోని బీఆర్ఎస్ కుటుంబాల్లో దేవరుప్పుల గ్రామానికి చెందిన చింత వెంకటయ్య, సీతారాంపురంలో మారోజు వెంకటమ్మ, రాంచంద్రాపురంలో కైరిక వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలను గురువారం ఆమె పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల ఇన్‌చార్జి మనోహర్‌రావు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరారెడ్డి, వృకోధర్‌రెడ్డి, మండల నాయకులు సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, గ్రంథాలయ జిల్లా డైరెక్టర్ భిక్షపతి, జోగు సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'నాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం'

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 19 : తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తమని ఆర్ఎంపీ గుగులోత్ రాములు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తీవ్ర రక్తస్రావంతో వచ్చిన మహిళకు ప్రాథమిక చికిత్స అందించానని అన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు. దుబ్బతండాకు చెందిన మహిళకు తాను అబార్షన్ చేయలేదని కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేశానన్నారు. తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. తాను 30 ఏళ్లుగా ఆర్ఎంపీగా వైద్యమందిస్తున్నానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పని చేస్తున్నానని అన్నారు.

చిన్నపెండ్యాలలో వైద్య శిబిరం

చిల్పూర్, అక్టోబర్ 19 : మండలంలోని చిన్నపెండ్యాలలో రాజారపు ప్రతాప్ ట్రస్ట్ చైర్మన్ ప్రభుదేవ్ గురువారం వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడారు. గ్రామస్తులకు రక్త, కంటి, దంత పరీక్షలు చేసి మందులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమా సమ్మయ్య, డీఎంహెచ్‌వో సుగుణాకర్, మాజీ సర్పంచ్‌లు సమ్మయ్య, వెంకటయ్య, రాజమౌళి, మాజీ ఎంపీటీసీ గడ్డమీది అశోక్, దేవస్థానం డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు, గ్రామ అధ్యక్షుడు హరిబాబు, విజయ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న రాజారపు ప్రతాప్

కొనసాగుతున్న దేవీ నవరాత్రోత్సవాలు

లింగాలఘనపురం : దుర్గామాత మండపంలో భజన చేస్తున్న భక్తులు

పాలకుర్తి : చండీహోమం చేస్తున్న భక్తులు

లింగాలఘనపురం, అక్టోబర్ 19 : మండలంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో దుర్గాదేవి నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రాత్రి 12 గంటల వరకు భజనలు చేస్తున్నారు. లింగాలఘనపురంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు పూజారి ఉమానాథ్‌శర్మ అధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రానికి చెందిన రుద్రబోయిని పద్మ-మల్లేశం, రుద్రబోయిన చైతన్య, నరేశ్ దుర్గామాత విగ్రహాన్ని అందించారు. భజనలో బోయిని రాంబాబు, బెజ్జం రాంనర్సయ్య, కస్తూరి కౌశిక్, పుల్కరం నర్సయ్య, ఆకుల నరసింహులు, గట్టగల్ల యాకయ్య, దేవేందర్, కేమిడి సత్యనారాయణ, బెజ్జం శ్రీశైలం, ఎడ్ల సాయికుమార్, బలుపాల శ్రావణ్‌కుమార్, బోయిని కరుణాకర్, క్రాంతి, బోయిని రంజిత్‌కుమార్, ఎడ్ల సంతోశ్, ఆకుల యాదగిరి, బండి వేణు, పుల్కరం రమేశ్, బోయిని శివ కృష్ణ, బీ రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : పాలకుర్తితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నెలకొల్పిన మండపాలు, లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఐదో రోజు గురువారం దుర్గాదేవి మహా చండీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. చండీహోమం నిర్వహించారు. పలువురు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.